


హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.174	270	300
సూర్యాపేట	రూ.180	250	280
నల్లగొండ	రూ.170	246	280

ఉష్ణోగ్రత గరిష్ఠం 36.5 । కనిష్ఠం 24.4

వైటీడీఏ పనులకు నిధుల కొరత



రెండు అండర్‌పాస్ మార్గాల్లో ఒక దాన్ని పూర్తిగా, రెండో దాంట్లో సగం వరకు ఏర్పాటుచేసిన దుకాణాలు

యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహస్వామి కొండపైన పాత నిర్మాణాలు తొలగించి ఆలయం మినహా ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని గత ప్రభుత్వం నిర్ణయించింది. ప్రత్యేకంగా భక్తుల కొండ కింద దుకాణ సముదాయాల నిర్మాణాలను మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా వైటీడీఏ ఆధ్వర్యంలో చేపట్టింది. ఆ పనులు చివరిదశలో నిధుల కొరతతో నిలిచాయి. ఎన్నికల కోడ్ ముగుస్తున్న నేపథ్యంలో నిధులు విడుదల అవుతుందొచ్చని వైటీడీఏ అధికారులు భావిస్తున్నారు. కాగా, ఇదే తరుణంలో 2026 వరకు కొండపై వర్తకం నిర్వహించేందుకు కోర్టు స్టే ద్వారా వర్తకులు అనుమతి పొందారు. ఈ మేరకు తాత్కాలికంగా 10 దుకాణాలు విష్ణు పుష్కరిణి ఎదురుగా ఉన్న అండర్‌పాస్‌తో పాటు ఆ పరిసరాల్లో గుడారాలు ఏర్పాటుచేసుకోగా, భక్తుల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది.

- భువనగిరి అర్బన్

భక్తుల సౌకర్యార్థం కావాల్సిన నిర్మాణాలు కొండ కింద చేపట్టేందుకు గండి చెరువు నుంచి ఊరకుంట చెరువు వరకు రెండు విడతల్లో 73, 78 నుంచి 119 సర్వేనంబర్ల వరకు తొలి విడతలో 93.03 ఎకరాలు, మలివిడతలో 49.24ఎకరాలు కలిపి 142.27 ఎకరాల వ్యవసాయ భూములను అప్పటి ప్రభుత్వం సేకరించింది. ఈ భూముల్లో తేపోత్సవం(గండి చెరువు) లక్ష్మీపుష్కరిణిని, ఆర్టీసీ బస్టాండ్, అన్నదాన సత్రం, కల్యాణ కట్ట, సత్యదేవుడి వ్రత మండపం, కొండపైన వ్యాపారులు, కొండకింద రోడ్డు బాధితుల కోసం దుకాణ సముదాయాలు నిర్మించగా, మిగిలిన భూములను పార్కింగ్ కోసం కేటాయించారు.

కోర్టు స్టేతో 10 దుకాణాలు

ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా కొండపైన దుకాణాలు ఖాళీ చేయించగా జీవనోపాధి కోల్పోయామని వర్తకులు కోర్టును ఆశ్రయించగా కొండపైన 2026 వరకు 10 దుకాణాలకు కోర్టు అనుమతించింది. హోటళ్లు, కొబ్బరికాయల దుకాణాలు, జనరల్ దుకాణాలు, బొమ్మల దుకాణాలు, ఫొటో స్టూడియో తాత్కాలికంగా ఏర్పాటుచేసుకోగా, భక్తులకు అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారానే 112 మంది వర్తకులు ఇక్కడ విడతల వారీగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు.



అండర్‌పాస్ మార్గాల్లో ఏర్పాటు చేసిన దుకాణాలు

కొండకింద దుకాణ సముదాయాలు

దుకాణదారుల కోసం కొండకింద అన్నదాన సత్రం సమీపంలో 162దుకాణ సముదాయాలకు రూ.13కోట్లు కేటాయించగా, రూ.8కోట్ల మేర పనులు పూర్తయ్యాయి. మరో రూ.5కోట్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయి. మరో 166(నిర్వాసితుల కోసం బస్టాండ్ పక్కన వేరుగా) దుకాణ సముదాయాల కోసం రూ.60కోట్లు మంజూరు కాగా, రూ.50కోట్ల పనులు పూర్తయ్యాయి. రూ.10కోట్లతో నిర్మించాల్సిన ఆర్టీసీ బస్టాండ్ పనుల్లో రూ.5కోట్ల మేర పనులు పూర్తయ్యాయి. ఎన్నికల కోడ్ ముగుస్తున్న నేపథ్యంలో నిధులు మంజూరు కావొచ్చని వైటీడీఏ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ దుకాణాల ఏర్పాటు స్థలాభావం కారణంగా విష్ణుపుష్కరిణి ఎదురుగా భక్తులు కాలినడకన వెళ్లే దారి(అండర్‌పాస్) లో ఏర్పాటుచేశారు. శివాలయం, ప్రసాదాల కౌంటర్, ప్రధానాలయానికి తూర్పుదిక్కు నుంచి భక్తులు నడిచే ప్రధాన దారి వెంట అండర్‌పాస్‌లో ఏర్పాటు చేయడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. రద్దీ దినాల్లో ఈ దారి వెంట భక్తులు నడవలేకపోతున్నారు. నిధులు విడుదల కాగానే చివరి దశ పనులు పూర్తి చేస్తామని వైటీడీఏ ఈఈ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆ తర్వాత కొండకిందకు తరలించాల్సి దుకాణాలను అధికారుల ఆదేశాలతో నిర్ణయం తీసుకుంటామని ఆలయ పరిపాలన విభాగం ఏఈవో గట్టు శ్రావణ్‌కుమార్ తెలిపారు.

- » నిలిచిన దుకాణసముదాయాల నిర్మాణాలు
- » ఆర్టీసీ బస్టాండ్ పనులు రూ.5 కోట్ల మేర పెండింగ్



దుకాణ సముదాయాలు దేవస్థానం ఆధీనంలోకి రాలేదు..

కొండకింద నిర్మించిన దుకాణసముదాయాలు వైటీడీఏ నుంచి దేవస్థానం ఆధీనంలోకి రాలేదు. ప్రస్తుతం 2026 వరకు కొండపైన నిర్వహించుకునేందుకు కోర్టు స్టే ఉంది. 10దుకాణాలకు నెలవారీగా అద్దె రూ.12లక్షలతో పాటు జీఎస్టీ రూ.2,40,000 చెల్లిస్తున్నారు. దుకాణ సముదాయాల అప్పగింత, విధించిన కోర్టు స్టే ఎత్తివేత ప్రక్రియలు పూర్తి కాగానే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటాం.

- శ్రావణ్, గుట్ట దేవస్థానం పరిపాలన విభాగం ఏఈవో

నిధులు విడుదల కాగానే పనులు పూర్తి చేసి అప్పగిస్తాం..

162 దుకాణ సముదాయాల చివరిదశ పనులు నిధుల కొరతతో నిలిచాయి. నిధులు రాగానే పనులు పూర్తి చేసి అప్పగిస్తాం.అదేవిధంగా కొండకింద బస్టాండ్ పక్కన రోడ్డు నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితుల కోసం 166దుకాణ సముదాయాలు కూడా నిర్మాణంలో ఉన్నాయి. నిధుల్లేక పెండింగ్‌లో ఉండగా సముదాయాల్లో పనులు పూర్తి కాగానే దేవస్థానం స్వాధీనం చేస్తాం.

- వెంకటేశ్వరరెడ్డి, వైటీడీఏ ఈఈ



ఉపాధ్యాయ బదిలీలు,పదోన్నతుల

ప్రక్రియ ఆలస్యం

- » ఎన్నికల కోడ్ ఎత్తేశాకే కొనసాగనున్న ప్రక్రియ
- » 10 నుంచి మొదలయ్యే అవకాశం



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ఆలస్యం కానుంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఇంకా కొనసాగుతుండటంతో రెండు రోజులు ఆలస్యం కానుంది. ఈ నెల 10వ తేదీ సోమవారం నుంచి మొదలయ్యే అవకాశం ఉంది. ఆదివారం వరకు కూడా కోడ్ అమలులో ఉంది.

- నల్లగొండ

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసినా, జిల్లా విద్యాశాఖకు ఎలాంటి ప్రొసీడింగ్స్‌ను జారీ చేయలేదు. వాస్తవానికి శనివారం నుంచే ఈ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉంది. పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే కావడంతో రెండో శనివారం అయినా, ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయడమే కాకుండా ఇతర మార్గదర్శకాలను విడుదల చేసింది. అయితే కోడ్ కారణంగా ప్రక్రియకు బ్రేక్ పడింది. ఈనెల 30వ తేదీ వరకు మల్టీజోన్-2లో పదోన్నతుల, బదిలీలను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే జారీ చేసిన నిబంధనల మేరకు షెడ్యూల్ ఉంటుందా? లేదా? మారుతుందా? అనే దానిపై ఉపాధ్యాయులపై సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ 8, 9వ తేదీల్లో జరగాల్సిన ప్రక్రియను 10వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు సమాచారం. ప్రక్రియ ప్రారంభం ఆలస్యం కానుండటంతో జూలై 1, 2 తేదీల వరకు చివరి గడువును పొడగించనున్నారు. తొలుత స్కూల్ అసిస్టెంట్లకు జీహెచ్ఎంలుగా పదోన్నతులు కల్పించి ఆ తరువాత బదిలీల ప్రక్రియ ప్రారంభిస్తారు. అనంతరం ఏర్పడిన స్కూల్ అసిస్టెంట్ ఖాళీలను ఎస్జీటీలకు పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తారు. ఆ తరువాత ఎస్జీటీల బదిలీలు కొనసాగుతాయి.

గత మార్గదర్శకాలతోనే పదోన్నతులు, బదిలీలు

గత ఏడాది జారీ చేసిన షెడ్యూల్‌లో కటాఫ్ డేట్‌ను ఆగస్టు నెలాఖరు వరకు ప్రకటించారు. కోర్టు కేసుల కారణంగా ఆ ప్రక్రియ నిలిచింది. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ షెడ్యూల్‌నే పొడిగిస్తూ రీషెడ్యూల్‌ను ఈ నెల 7వ తేదీన విడుదల చేసింది. ఈ ఆరు నెల కాలంలో ఎనిమిదేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా మార్గదర్శకాలు లేవు. వివిధ వ్యాధులతో ఇబ్బందిపడుతున్న ఉపాధ్యాయులకు వెసులుబాటు కల్పించేలా, వివిధ కేటగిరీల్లో కేటాయించే పాయింట్ల విషయంలో స్పష్టత లేకపోవడంతో ఉపాధ్యాయులు గందరగోళానికి గురవుతున్నారు. మూడు ఏళ్లలోపు సర్వీస్ ఉన్న వారికి మినహాయింపు ఇచ్చినప్పటికీ రీషెడ్యూల్ జారీ చేసిన సమయానికి చాలా మంది ఉపాధ్యాయులు మూడేళ్ల సర్వీసు ఉండగా, ఈ విషయమై మార్గదర్శకాలు జారీ చేయలేదు. గతంలో మూడు సంవత్సరాల సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులందరూ బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం వారు మూడు సంవత్సరాల సర్వీస్ లోపు కావడంతో ఎడిట్ ఆప్షన్ సౌకర్యం కల్పిస్తే యథాస్థానంలో ఉంటారు. లేని పక్షంలో స్థానచలనం జరుగుతుంది. ఈ విషయంలో కూడా పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలు జారీ చేయాల్సి ఉంది. ఒకవేళ ఎడిట్ ఆప్షన్ ఇస్తే బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ మొత్తం ఆలస్యమయ్యే అవకాశం లేకపోలేదు. ఇది ప్రభుత్వంపరంగా తీసుకోవాల్సిన నిర్ణయం. కాగా, దీనిపై కొన్ని ఉపాధ్యాయ సంఘాలు ఇప్పటికే ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది.

నేడు గ్రూప్-1 పరీక్ష

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ హనుమంతు కే.జెండగే



భువనగిరిలోని మదర్ థెరిస్సా పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

భువనగిరి అర్బన్, భువనగిరి రూరల్, జూన్ 8: జిల్లాలో ఆదివారం గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలో మదర్ థెరిస్సా మాంటిస్సోరీ, దివ్యబాల హైస్కూల్, వెన్నెల ఇన్స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, క్రిష్ణవేణి ట్యాలెంట్ స్కూల్, భువనగిరి కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్, ఎస్ఎల్ఎన్ఎస్ కాలేజీ, జాగృతి, నవభారత్ డిగ్రీ, పీజీ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా వీటిని కలెక్టర్ హనుమంతు కే.జెండగే శనివారం పరిశీలించారు. మొత్తం తొమ్మిది పరీక్షా కేంద్రాల్లో 3,349మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. ఉదయం 9 నుంచి 10గంటల వరకు మాత్రమే అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తారు. తర్వాత నిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతించరు. అభ్యర్థులు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ ఇబ్బందులు ఎదురైతే 8331997006, 8331997037 సెల్ ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తోపాటు ఏదైనా ఒక గుర్తింపు వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. హాల్ టికెట్‌పై ఫొటో సరిగా లేకపోతే గెజిటెడ్ అధికారితో సంతకం చేయించాలి. మొత్తం కేంద్రాలను రెండు రూట్లలో విభజించి 10మంది పరిశీలకులు, 9మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లు, 39మంది ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించారు. డీసీపీ రాజేష్‌చంద్ర నేతృత్వంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేయనున్నారు. ఒక చీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు సెల్‌ఫోన్‌కు అనుమతి ఇస్తారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు ప్రతీ పరీక్ష కేంద్రాన్ని మూడు సార్లు పరిశీలిస్తారు. అభ్యర్థులు తప్పనిసరిగా బయోమెట్రిక్ ఇవ్వాలి. లేదంటే జవాబు పత్రం మూల్యాంకనం చేయరు. అభ్యర్థులు ఎలాంటి ఎలాక్ట్రానిక్ వస్తువులను, సెల్‌ఫోన్‌లను తీసుకెళ్లకూడదు. మహిళలు మెహందీ, బంగారు ఆభరణాలు ధరించకూడదు. కాళ్లకు షూ, సాక్స్ ధరించకూడదు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా జరగేలా ముందస్తు చర్యలు తీసుకున్నారు. పరీక్షకు సమయానికి వచ్చేలా ఆర్టీసీ అధికారులు బస్సులు నడపనున్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో శానిటైజర్, మెడికల్ సదుపాయాలతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచనున్నారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం స్ర్కైబ్స్, కుర్చీలు, బెంచీలు, ర్యాంపులు తదితర వసతులు కల్పించారు.

లోక్ అదాలత్‌లో 22,429 కేసుల పరిష్కారం

జిల్లా ప్రధాన న్యాయాధికారి జయరాజు



భువనగిరిలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి జయరాజు

భువనగిరి రూరల్, జూన్ 8: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా జిల్లాలో 22,429 కేసులు పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన న్యాయాధికారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు ఏ.జయరాజు తెలిపారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో ఆయన మాట్లాడారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రజలకు ఉచిత న్యాయం, న్యాయ విజ్ఞానం అందించామన్నారు. లోక్ అదాలత్‌తో చిన్న చిన్న తగాదాలను రాజీచేసుకొని స్నేహ పూర్వక వాతావరణంలో ఉండడమే కాకుండా సివిల్ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. దీంతో కుటుంబాల శ్రేయస్సుతో పాటు ఆర్థిక ప్రగతి కలుగుతుందన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 8,421 క్రిమినల్ కేసులు, 15 సివిల్ కేసులు, ప్రీలిటిగేషన్, టెలిఫోన్, రుణ బకాయిల కేసులు, 13 ఎస్‌బీఐ కేసులు, 13,974 ట్రాఫిక్ చాలన్ల కేసులు, మొత్తం 22,429 కేసులను పరిష్కరించినట్టు వివరించారు. కార్యక్రమంలో ప్రధాన సివిల్ జడ్జీలు వి.మాధవిలత, డి.నాగేశ్వర్‌రావు, ఏసీపీ రవీందర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బబ్బూరి హరినాథ్‌గౌడ్, ఏపీపీవో సౌజన్య, న్యాయవాదులు ఎస్.జైపాల్, జి.శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మూసీకి పుష్కల జలం..

కన్నీటి సాగరం

పూర్తిస్థాయి నీటిమట్టానికి 10 అడుగుల దూరంలో మూసీ

కనిష్ఠ నీటిమట్టానికి దిగువకు నాగార్జునసాగర్

హైదరాబాద్ జంట నగరాల నుంచి వచ్చే వృథా నీటికి, మూసీ ఎగువ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షపు నీరు తోడవడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో పెద్ద నీటి వనరుగా ఉన్న మూసీ ప్రాజెక్టు జలకళను సంతరించుకుంటోంది. 623 అడుగుల కనిష్ఠ స్థాయి నుంచి మండు వేసవిలో సైతం ప్రాజెక్టు నీటిమట్టం 636.20 అడుగులకు చేరింది. ఈ క్రమంలో 40 రోజుల్లో మూసీ ప్రాజెక్టు నీటిమట్టం 13 అడుగుల మేర పెరిగి వరద నీటితో ప్రాజెక్టు కళకళలాడుతోంది. నాగార్జునసాగర్‌లో దీనికి భిన్న పరిస్థితులు ఉన్నాయి. ప్రాజెక్టు కనిష్ఠ నీటిమట్టం 510 అడుగులు కాగా, దీనికి దిగువకు 504.70 అడుగుల వద్ద ప్రాజెక్టు నీటిమట్టం ఉంది.

- కేతేపల్లి, నాగార్జునసాగర్

వేసవిలో మండే ఎండలకు రాష్ట్రంలోని ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు ఎండి బీటలు వారుతుంటే మూసీ ప్రాజెక్టు నీటిమట్టం మాత్రం ఒక్కో అడుగు పెరుగుతూ గరిష్ఠస్థాయికి 10 అడుగుల దూరంలో ఉంది. వానాకాలం నాటికే ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరువలోకి వస్తుండటం, ఆయకట్టు రైతుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. 645 అడుగులు (4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల ఈ ప్రాజెక్టు నీటిమట్టం గత నెల (ఏప్రిల్) 27వ తేదీ నాటికి 623.10 అడుగుల (0.67టీఎంసీలు) కనిష్ఠ స్థాయిలో ఉంది. ఈ క్రమంలో ఎగువ మూసీ నదికి ఇరువైపులా పరివాహక ప్రాంతాల్లోని ధర్మారెడ్డి కాల్వ, పిల్లాయిపల్లి, ఆసిఫ్‌నహర్ కత్వలు, ఇతర ఫీడర్ ఛానళ్లకు మళ్లించిన హైదరాబాద్ నగరం నుంచి వచ్చే డ్రైనేజీ, వృథా నీటితో చిట్యాల, రామన్నపేట, నార్కట్‌పల్లి, శాలిగౌరారం మండలాల్లోని పలు చెరువులు, కుంటలు నిండి ప్రస్తుతం అలుగు పోస్తున్నాయి. ఆయా చెరువులు, కుంటల అలుగుల నుంచి వచ్చే నీరంతా ప్రస్తుతం దిగువన ఉన్న మూసీ ప్రాజెక్టుకు చేరుతోంది. మరోవైపు హైదరాబాద్ నగరంతో పాటు ఎగువ మూసీ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న అకాల వర్షాలకు వరద మూసీ ప్రాజెక్టుకు వచ్చి చేరుతోంది. దీంతో గత 40 రోజులుగా ప్రాజెక్టుకు 600 నుంచి 1,000 క్యూసెక్కుల మేర ఇన్‌ఫ్లో కొనసాగుతుండటంతో ప్రాజెక్టు నీటిమట్టం ఒక్కో అడుగు పెరుగుతూ వస్తోంది. ఈ క్రమంలో శనివారం సాయంత్రానికి ప్రాజెక్టు నీటిమట్టం 636.20 అడుగులుగా(2.41 టీఎంసీలు) నమోదైంది. ఎగువ నుంచి 750.57 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 64.35 క్యూసెక్కుల మేర నీరు లీకేజీలు, ఆవిరి రూపంలో వెళ్తోంది. కాగా, గత ఏడాది ఇదే సమయానికి ప్రాజెక్టు నీటిమట్టం 641.80 అడుగులు (3.47టీఎంసీలు)గా, ఇన్‌ఫ్లో 625 క్యూసెక్కులుగా ఉంది.

504అడుగుల వద్ద సాగర్

నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గత ఆరేళ్లతో పోలి స్తే ఈ ఏడాది ఆందోళనకరంగా మారింది. ఆరేళ్ల క్రితం సాగర్ ప్రాజె క్టు నీటిమట్టం కనిష్ఠ స్థాయి 510 అడుగుల దిగువకు చేరుకుంది. తిరిగి ఈ ఏడాది కనిష్ఠ స్థాయి దిగువకు నీటిమట్టం చేరుకుంది. గత ఏడాది కృష్ణానది బేసిన్‌లో సరిపడా వర్షాలు పడకపోవడంతో ప్రాజెక్టు ల్లో కేవలం తాగు నీటి అవసరాలకు మాత్రమే నీరుంది. దీంతో సాగర్ ప్రాజెక్టు ఆయకట్టులో క్రాప్ హాలిడే ప్రకటించారు. ఈ ఏడాదైన వరుణుడు కరుణించి ఆయకట్టుకు సాగు నీటి విడుదల ఉంటుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.5050టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 504.70 అడుగులుగా (122.8483టీఎంసీలు)ఉంది. సాగర్ నుంచి జంట నగరాలకు తాగునీటి అవసరాలకోసం పుట్టగండి వద్ద ఎమర్జెన్సీ వద్ద మోటార్లద్వారా 800 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 800క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా, ఎగువ నుంచి ఎటువంటి నీటి రాక లేదు.



జలకళను సంతరించుకున్న మూసీ రిజర్వాయర్



వెలవెలబోతున్న నాగార్జునసాగర్ ప్రాజెక్ట్

ముందస్తు వర్షాలు

ముమ్మరంగా వ్యవసాయ పనులు

నల్లగొండ: ఎన్నడూలేని విధంగా ఈఏడాది మే నెలలో అకాల వర్షాలు కురవడం, ఆతరువాత అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో ఉమ్మడి జిల్లా అంతటా రైతులు వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. మే నెలాఖరులో రోహిణి కార్తెలో వేసవిదుక్కుల్లో పత్తి విత్తనాలు కూడా విత్తారు.దీనికి తోడు నైరుతి రుతుపవనాలు ఏడాది ముందుగానే రావడంతో వేసవిలో పత్తివిత్తనాల వేసిన రైతులు గట్టెక్కారు. నల్లగొండ జిల్లాలో ఈనెల ఈనెల 8వ తేదీ వరకు సాధారణ వర్షపాతం 20.9మి.మీకు 109 మి.మీ వర్షం కురిసింది. ఈనెల 8వతేదీవరకు మొత్తం429.5 మి.మీ వర్షం కురిసింది. నల్లగొండ డివిజన్‌లో 387.3మి.మీ, మిర్యాలగూడ డివిజన్‌లో 523.6, దేవరకొండ డివిజన్‌లో 492.3, చండూరు డివిజన్‌లో 232.9మి.మీ వర్షం కురిసింది. చాలాచోట్ల రైతులు వరి నార్లుపోయగా, ఇప్పటికే 60శాతానికి పైగా పత్తి విత్తనాలు విత్తారు.

ఇక్కత్ డిజైన్ల డూప్లికేషన్‌పై చర్యలు

సీఐఐ ప్రతినిధి, జీఐ పేటెంట్ రైట్స్ అధికారి సుభజిత్‌షా



భూదాన్‌పోచంపల్లికి వచ్చిన సీఐఐ ప్రతినిధి, జీఐ పేటెంట్ అధికారి సుభజిత్‌షాకు సమస్యలను విన్నవిస్తున్న టైఅండ్‌డై అసోసియేషన్ అధ్యక్షుడు భారతలవకుమార్

భూదాన్‌పోచంపల్లి, జూన్ 8: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ డిజైన్ల చౌర్యానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ప్రతినిధి, జియోగ్రాఫిక్ ఇండికేషన్ (జీఐ) పేటెంట్ రైట్స్ అధికారి సుభజిత్‌షా అన్నారు. పోచంపల్లిలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు సంబంధించిన కేసులను పరిశీలించేందుకు అడ్వకేట్ జానకితో కలిసి ఆమె శనివారం ఇక్కడికి వచ్చారు.

చేనేత వస్త్ర పరిశ్రమను, మగ్గాల పనితీరును పరిశీలించారు. పోచంపల్లి చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులను సంప్రదించి తగిన మార్గాలు వెతుకుదామన్నారు. చేనేత టైఅండ్‌డై అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు భారత లవకుమార్‌తోపాటు చేనేత ప్రతినిధులతో సమావేశమై పలు సమస్యలపై చర్చించారు. ఇక్కత్ డిజైన్ల డూప్లికేట్ గుజరాత్, రాజస్థాన్, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ప్రింటింగ్ అవుతోందని దీన్ని అరికట్టాలని అధికారులను కోరారు. ఈ మేరకు వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఈపూరి ముత్యాలు, మునుకూరి నర్సింహ, వనం దశరథ, కుడికాల రామనర్సింహ, గంజి బాలరాజు, సీత సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



వర్షంతో భువనగిరిలోని ప్రధాన రహదారిపై వరద

భువనగిరిలో కుండపోత వర్షం

భువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం కుండపోత వర్షం కురిసింది.పట్టణంలోని పలు ప్రధాన రహదారులు బస్టాండ్, లోత ట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం నీరు మోకాల్లోతు నిలిచి పో వడంతో పట్టణంలోని ప్రిన్స్ కార్నర్, అంబేడ్కర్, జం ఖాన్ గూడ, నల్లగొండ చౌరస్తా, బొమ్మాయిపల్లి అండ ర్ పాస్ ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. పలుచోట్ల ఈదురుగాలులకు చెట్లు విరిగాయి. డ్రెయినేజీలు పొంగిపొర్లాయి.

అంతర్‌జిల్లా దొంగ అరెస్టు

అక్కన్నపేట, జూన్ 8 : వరుస దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ శనివారం విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలానికి చెందిన సిరిగిరి సాయిబాబా అలియాస్ సాయికుమార్ తాగుడు, గంజాయికి బానిసై దొంగతనాలను అలవాటుగా చేసుకున్నారు. గతంలో కరీంనగర్, వరంగల్, నల్లగొండ, హుజూర్‌నగర్, జనగాం, భువనగిరి ప్రాంతాల్లో చోరీలు చేసిన జైలు వెళ్లి వచ్చాడు. అయినా బుద్ధిమారక గత నెల 19వ తేదీన అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామంలో కనకయ్య ఇంట్లోకి చొరబడి బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేశాడని ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా గంగాధర మండలం వెంకటాయపల్లి స్టేజీ వద్ద యూనికాన్ బైక్‌ను, మల్లంపల్లి గ్రామపాఠశాలలో నల్లాపైపులను చోరీ చేశాడని వివరించారు. అంతకపేట గ్రామంలో చోరిచేసిన సొత్తును కొండగట్టుకు వెళ్లి స్నేహితుడైన గంధం అర్జున్‌తో కలిసి విక్రయించాలని చెప్పగా అర్జున్ రూ.60 వేలకు విక్రయించి అందులో రూ.10 వేలు తీసుకుని మిగిలిన డబ్బును సాయిబాబాకు ఇచ్చాడు. ఆ డబ్బులను అవసరాలకు, జల్సాలకు సాయిబాబా ఖర్చు చేశాడు. శనివారం ఉదయం ఐదు గంటల సమయంలో భార్యాపిల్లలను చూసేందుకు చోరీచేసిన బైక్‌తో వస్తుండగా పట్టుకుని విచారించినట్లు తెలిపారు. విచారణలో చోరీ చేసినట్లు తేలడంతో అతడి నుంచి 30 గ్రాముల బంగారం, 166 గ్రాముల వెండి, యూనికాన్ బైక్‌ను, వెయ్యి రూపాయల నగదు స్వాధీనం చేసుకుని హుస్నాబాద్ కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్ఐ తెలిపారు.

SUMMER BLOCKBUSTER ENTERTAINER నేడే చూడండి



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | వెంకటరమణపద్మావతి - కాచిగూడ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | తారకరామ 70 ఎ/సి-కాచిగూడ | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ | శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | శివశక్తి 70ఎంఎం - కాప్రా | విజేత 70 ఎ/సి - బోరబండ | తాక్బూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | BR హైటెక్ - మాదాపూర్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | ఈశ్వర్ 70 - అత్తాపూర్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ | జగదాంబ 70 - ఘట్‌కేసర్ | శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట | రంగ 70ఎంఎం - జీడిమెట్ల | నర్తకి 70 ఎ/సి - అల్వాల్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | శాఖ్లాల 70ఎంఎం - ఇసిఐఎల్

SHRAY MOTION PICTURES THRO PARAMJYOTHI FILMS

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్

ఎస్2 - వరంగల్ | గీతా - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి - హన్మకొండ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - కరీంనగర్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | మరియు మీ అభిమాన థియేటర్లలో

SANTOSH ENTERTAINMENTS 9553374555 / 8121666662

SUPER HIT నేడే చూడండి



పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 1.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.35pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm
శాంతి 70ఎంఎం - కామారెడ్డి 11.00,2.00,6.00,9.00

SARTHAK MOVIES

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ | మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
వెంకటరమణపద్మావతి 70 - కాచిగూడ | తాక్బూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | రంగ 70ఎంఎం - జీడిమెట్ల | విజేత 70 ఎ/సి - బోరబండ
తారాకరామ 70ఎంఎం - కాచిగూడ | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | స్వప్న 35 ఎ/సి - కాటేదాన్
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి | శ్రీరాములు 70 - మూసాపేట | సంగీత 70 - ఆర్.సి.పురం | శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,6.00
వెంకటసాయి 70ఎంఎం ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
మహేశ్వరి 70ఎంఎం - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00 | శ్రీనివాస 70ఎంఎం - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.30am
INOX ఇకాన్ - హైటెక్‌సిటీ 10.05am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.15am
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.50am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.30am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.20pm

శ్రీనివాస 70 - గోదావరిఖని | మహానంద 70 - లక్సెట్టిపేట | రామకృష్ణ 70 - నాగర్‌కర్నూల్ | అలంకార్ 70 - సూర్యపేట
బాలాజీ 70 - జగిత్యాల | అచ్చిరెడ్డి 70 - హాలియా | వెంకటేశ్వర 70 - మహబూబ్‌నగర్ | మల్లేశ్వరి 70 - తిరుమలగిరి
వెంకటేశ్వర 70 - తూప్రాన్ | శ్రీనివాస 70 - సోలాపూర్ | వెంకటేశ్వర 70 - కొల్హాపూర్ | మహేశ్వరి 70 - నారాయణపేట
వెంకటరమణ 70 - తలాడ | తిరుమల 70 - ములుగు | రాఘవేంద్ర 70 - దేవరకద్ర | దేవి 70ఎంఎం ఎ/సి - జడ్చర్ల
శ్రీనివాస 70 - మక్తల్ | నేషనల్ 70 - కల్వకుర్తి | శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట | తిరందాజ్ 70ఎంఎం - కరీంనగర్
శ్రీనివాస 70 - వనపర్తి | | | కనకదుర్గ 70ఎంఎం - గంగావతి

SCREEN MAX PICTURES RELEASE

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఆరాధన 70 - తార్నాక 11.00,6.00 | తాక్బూరి 70 - ఇసిఐఎల్ 11.15,6.15 | మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,6.15
శ్రీ లక్ష్మి క.మం. 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | శ్రీప్రేమ 70ఎంఎం ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00 | సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,6.30 | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.40,7.30 | సత్యం - అమీర్‌పేట్ 10.25,7.15 | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00am | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.20pm

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శెట్టి సినిమాస్ ఎ/సి - నారపల్లి | మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఎల్‌వోసీ చెక్కు అందజేత

వలిగొండ, జూన్ 8 : యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామానికి చెందిన చెవ్వ మీనయ్యకు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి శనివారం రూ.2.50 లక్షల ఎల్‌వోసీ చెక్కును అందజేశారు. ప్రస్తుతం మీనయ్య అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన వైద్య ఖర్చులకు చెక్కును ఎమ్మెల్యే ఆయన కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, నాయకులు వెంకటేశం, యాదయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరగాళ్లతో.. తస్మాత్ జాగ్రత్త

- బ్యాంకు ఖాతా, ఏటీఎం, డెబిట్ కార్డు వివరాలు చెబితే డబ్బులు ఖాళీ
- అధికారులను వదలని సైబర్ నేరగాళ్లు
- జిల్లాలో ఇప్పటికే పలువురు బాధితులు

సూర్యాపేటటౌన్, జూన్ 8: ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలతో ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడం వివిధ రకాలుగా జరుగుతోంది. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్‌లనే లక్ష్యంగా చేసుకుని ఆఫర్లు ఉన్నాయని, కేవైసీ చేసుకోవాలని మెసేజ్‌ల రూపంలో లింక్‌లు పంపుతున్నారు. ఇదేసమయంలో ఏమాత్రం లింక్‌లు క్లిక్ చేసినా బ్యాంకులో నగదు గల్లంతవుతోంది. గతంలో కొంత మంది ఇళ్లలోకి చొరపడి చోరీలకు పాల్పడి నగదు, బంగారు అభరణాలను చోరీ చేస్తుంటారు. మరికొందరు నగదును తీసుకెళ్తుండగా ఏమార్చి అపహరిస్తున్నారు. ఇలా కాకుండా ఇటీవల నేరగాళ్లు సైబర్ నేరాలకు తెరలేపారు. సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు ఉన్న కొంతమంది వ్యక్తులు ఇలాంటి నేరాలకు పాల్పడుతూ ప్రజల నుంచి డబ్బులు కాజేస్తున్నారు. వారు ఎక్కడో ఒక చోట ఉండి ప్రజలకు ఫోన్లు, మెసెజ్‌లు పంపి వారి వ్యక్తిగత, బ్యాంకు ఖాతా వివరాలను మాయమాటలతో తెలుసుకొని మోసగిస్తున్నారు. బ్యాంకు ఖాతాలో నుంచి డబ్బులు పోయేంత వరకు కానీ బాధితులకు మోసపోయామని తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాంటి సైబర్ నేరాలు ప్రస్తుతం సమాజంలో ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి వారితో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు పదే పదే చెబుతున్నా నేరాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి.

సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి. కళ్లెదుట నేరం చేసే వ్యక్తుల కంటే ఈ సైబర్ నేరగాళ్లు చేసే మోసాలు ఎక్కువయ్యాయి. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగిన వ్యక్తులు తప్పుడు చిరునామాలతో పలురకాల సిమ్‌కార్డులను కొనుగోలు చేసి, మెయిల్ అడ్రస్‌లు కూడా తప్పులుగా నమోదు చేసి నేరాలకు పాల్పడుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరహాలోనే నేరాలు కూడా పెరుగుతున్నాయి. నేరగాళ్లు కొత్తపంథాలో నేరాలకు పాల్పడుతున్నారు. ఈ సైబర్ నేరానికి పాల్పడే వారు అమాయక ప్రజల గుర్తింపు కార్డులను కూడా వాడుకుంటున్నారు. వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు దోచుకుంటున్నారు. ఇలాంటి వారితో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పాస్‌వర్డ్ చెబితే డబ్బులు ఖాళీ

గుర్తుతెలియని వ్యక్తులు వివిధ రకాలుగా నమ్మబలుకుతూ మోసగిస్తున్నారు. తాము బ్యాంక్‌కు సంబంధించిన అధికారులమని, లాటరీలో బహుమతి వచ్చిందని, కస్టమర్ కేర్ నుంచి మాట్లాడుతున్నామని లేదంటే తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పిస్తామని, పలు ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మపలుకుతూ ప్రజల నుంచి బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం, డెబిట్, క్రెడిట్‌కార్డుల వివరాలు, పాస్‌వర్డ్, బ్యాంకు ఓటీపీ వివరాలు అడుగుతున్నారు. వాటి ద్వారా వారికున్న సాంకేతిక పరిజ్ఞానంతో బ్యాంకు ఖాతాల్లో నిల్వ ఉన్న నగదును ఆన్‌లైన్‌లోనే కాజేస్తున్నారు. అంతేకాకుండా ఆన్‌లైన్ కొనుగోలు, విక్రయాల విషయంలో కూడా మోసగిస్తున్నారు. ఇలా ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు ఈవిధంగా నమ్మపలికినా, సెల్‌ఫోన్‌కు, మెయిల్ అడ్రస్‌కు మెసెజ్‌లు పంపినా, డబ్బులు కాజేసే అవకాశాలు ఉన్నాయి.

మాయమాటలతో నేరాలు


సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ఇప్పటికే సూర్యాపేట జిల్లాలో కొంతమంది ప్రజలు చిక్కుకున్నారు. అమయకులను మభ్యపెడుతూ అందినకాడికి దోచుకుంటునే ఉన్నారు.సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే పేరుతో నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్లు రెండు ఓపెన్ చేసి సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే ప్రయత్నం చేశారు. ఎస్పీ రాహుల్‌హెగ్డే పేరుతో సైబర్ నేరగాళ్లు సూర్యాపేటకు చెందిన ఒక వ్యక్తికి నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్ నుంచి ఎస్పీ రాహుల్‌హెగ్డే పేరుతో ఆరోగ్యం ఎలా ఉందని టెస్ట్‌మెసేజ్ చేశారు. నా ఫ్రెండ్ సీఆర్‌పీఎఫ్‌లో పనిచేస్తున్నాడని అతను రూం ఖాళీ చేస్తున్నాడని అతిచౌకగా ఫర్నిచర్ ఇస్తున్నాడని వీలైతే తీసుకో అని మెసేజ్ పంపించాడు. నాఫ్రెండ్ ఫోన్ చేస్తాడని మొబైల్‌నెంబర్ పంపించమని ఎస్పీ పేరుతో సదరు వ్యక్తికి టెస్టు మెసేజ్ చేశారు. ఆ తర్వాత కాసేపటికి సీఆర్‌పీఎఫ్ ఉద్యోగిని అంటూ ఫోన్ చేయడంతో పాటు కొంతనగదును ముందుగా ఆన్‌లైన్‌లో పంపించాలని చెప్పడంతో సదరు వ్యక్తికి కొంత అనుమానం వచ్చి ఎస్పీ పీఆర్‌వోకు సమాచారం ఇవ్వడంతో పీఆర్‌వో ఎస్పీ దృష్టికి తీసుకుపోగా అవి నకిలీ ఫేస్‌బుక్‌లు అకౌంట్లు అని, ఎలాంటి నగదు పంపవద్దని ఎస్పీ చెప్పారు. అదేవిధంగా డీఎంహెచ్‌వో కోటాచలం కొద్ది నెలల క్రితం సైబర్ నేరగాళ్ల వలలోచిక్కాడు. కలెక్టర్ పేరుతో ఫేస్‌బుక్ ద్వారా మెసేజ్ చేసి నగదును కాజేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రానికి చెందిన వ్యాపారులను, ఉద్యోగులను, అధికారులను, అమాయకులను ఈ మాయగాళ్లు మోసం చేస్తున్నారు. జిల్లాలో ఏడాది నుంచి 641 సైబర్ కేసులు నమోదుకాగా రూ.1.88 కోట్లు నగదును కాపాడగలిగారు.


ఖాతా వివరాలు చెప్పొద్దు



ప్రజలు గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు ఏ పరిస్థితుల్లో చెప్పొద్దు. వాటి ద్వారా కొంతమంది సైబర్ నేరగాళ్లు మోసగించి డబ్బులు కాజేస్తున్నారు. ప్రతీ పోలీస్‌స్టేషన్‌లో సైబర్ వారియర్స్ ఉన్నారు. ఈవిధంగా ఎవరైనా మోసపోయినట్లు గుర్తిస్తే 24 గంటల్లోపు సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమాచారమివ్వాలి. ఆవిధంగా సమాచారం ఇచ్చిన వారి బ్యాంకు ఖాతాను నిలుపుదల చేయించి ఖాతా నుంచి డబ్బులు పోకుండా చూస్తాం. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేసి సమాచారమివ్వాలి.


● రాహుల్‌హెగ్డే, ఎస్పీ, సూర్యాపేట జిల్లా





గృహవినియోగదారుడికి గ్రామ వీధిదీపాల బిల్లు

- ఒక్కనెలకే రూ.33,303 బిల్లు
- సరిచేస్తామని చెప్పి రెండు నెలలు



వినియోగదారుడికి వచ్చిన రూ.33,303 వేలు

నార్కట్‌పల్లి, జూన్ 8: ఓ సాదాసీదా గృహ విద్యుత్ వినియోగదారుడికి విద్యుత్ శాఖా కరెంటు బిల్లు 'షాక్' ఇచ్చింది. మహా అయితే నెలకు రూ.200లు లేదా రూ.300 బిల్లు వచ్చే ఆ ఇంటికి ఏకంగా రూ.33,303 బిల్లు వేసింది. బిల్లు చూసిన వినియోగదారుడు ఇదేంటని విద్యుత్ సిబ్బందిని నిలదీస్తే సరిచేస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా, యధావిధిగా ప్రతీ నెలా బకాయి కింద వస్తూనే ఉంది. ఎన్నికల వాగ్దానాల అమలులో భాగంగా 200 యూనిట్ల వరకు ప్రభుత్వం ఓ వైపు ఉచిత కరెంటు కింద 'జీరో' బిల్లును ఇస్తుండగా విద్యుత్ శాఖ నిర్వాకంతో బాధిత వినియోగదారునికి మాత్రం ఇంకా బిల్లు బకాయి చూపిస్తూనే ఉంది. ఈ విచిత్రం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బీ.వెల్లెంలలో వెలుగుచూసింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం విశ్వనాథుల పిచ్చయ్యకు గ్రామంలో చిన్నపాటి ఇల్లు ఉంది. 4050700328 పేరిట సర్వీస్‌నెంబర్‌తో గృహ విద్యుత్ కనెక్షన్ గత డిసెంబరులో ఇంటివెనక చెట్లకొమ్మలను నరికే క్రమంలో సర్వీస్ వైర్లు తెగిపోయాయి. దీంతో కొత్త సర్వీస్‌వైరు తెచ్చుకోగా విద్యుత్ సిబ్బంది తిరిగి ఆ ఇంటికి కనెక్షన్ ఇచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఇక్కడే జరిగిన పొరపాటుతో మీటరు విష్ణుచక్రంలా తిరిగి కరెంటు బిల్లు ఒక్క నెలలోనే రూ.33,303 వచ్చింది. ఈ విషయాన్ని పిచ్చయ్య విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాడు. స్తంభం ఎక్కి పరిశీలించగా గ్రామంలో వీధిదీపాల వైరుకు మీటరు కనెక్షన్ ఇచ్చినట్లు గుర్తించారు. ఈ కారణంగానే బిల్లు ఎక్కువగా వచ్చినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారి దృష్టికి తీసుకువెళ్లారు. బిల్లును రద్దు చేయాలంటూ సదరు అధికారి శాఖా అకౌంట్స్ విభాగానికి లేఖ రాశారు. ఇది జరిగి రెండు నెలలైనా బిల్లు బకాయి అలాగే వస్తుండటంతో హెల్పర్‌ను నిలదీయగా నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడని బాధితుడు ఆరోపిస్తున్నారు.

వచ్చే నెల బిల్లులోనైనా సరిచేస్తాం

బాధిత విద్యుత్ గృహ వినియోగదారుడు విశ్వనాథుల పిచ్చయ్య ఇంటి విద్యుత్ వాడకానికి సంబంధించి బిల్లు ఎక్కువగా వచ్చినట్లు మా దృష్టికి వచ్చింది. మీటరులో సాంకేతిక లోపం ఉన్నట్లు గుర్తించి మీటరు మార్చాం. ఎక్కువగా వచ్చిన బిల్లును సరిచేయాలని సూచిస్తూ అకౌంట్స్ విభాగానికి లెటర్ కూడా రాశాం. బహుశా ఎన్నికల కారణంగా ఆలస్యం అయ్యుండొచ్చు. వచ్చే నెల బిల్లులోనైనా సరిచేసేలా చర్యలు తీసుకుంటా.

- కే.చంద్రశేఖర్‌రావు, ఏఈ

రామోజీరావు మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు

నల్లగొండ / హుజూర్‌నగర్, జూన్ 8 : ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరని లోటని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లో రామోజీరావు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు.

తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరని లోటు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

పద్మవిభూషణ్ రామోజీరావు మృతి తెలుగురాష్ట్రాల ప్రజలకు తీరని లోటని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సామాన్య కుటుంబంలో జన్మించిన రామోజీరావు స్వశక్తితో ఎదిగి అక్షరశిల్పిగా మారారని, తెలుగువెలుగుతో అమ్మ భాషకు వన్నె తెచ్చేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

గొప్ప మాతృభాషా ప్రేమికున్ని కోల్పోయాం: జగదీష్‌రెడ్డి

తెలుగు రాష్ట్రాలు గొప్ప మాతృభాషా ప్రేమికుడు రామోజీరావును కోల్పోయాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి హైదరాబాద్‌లో రామోజీరావు పార్థివ దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష పట్ల రామోజీరావుకు ఉన్న ప్రేమ, మమకారం, నిబద్ధతను జగదీష్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. రామోజీరావు మృతికి తీవ్రవిచారం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి ప్రకటించారు.



రామోజీరావు పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్యపూజలు

భువనగిరి అర్బన్, జూన్ 8 : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి క్షేత్రంలో శనివారం శాస్త్రోక్తంగా నిత్యపూజలు జరిగాయి. సుప్రభాత సేవతో గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను మేల్కొలిపిన అర్చకస్వాములు సువర్ణ ప్రతిష్ఠామూర్తులను వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ పంచామృతాలతో అభిషేకించి తులసీదళాలతో అర్చించారు. ప్రాకారమండపంలో సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో వైభవంగా చేపట్టారు. అదేవిధంగా అష్టభుజి ప్రాకార మండపంలో స్వామి అమ్మవార్లను ముగ్ధమనోహరంగా అలంకరించి ప్రత్యేకవేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి విశ్వక్సేనుడి తొలిపూజలతో నిత్యతిరుకల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో చేపట్టారు. సాయంత్రం ప్రధానాలయ ముఖమండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన ఆచార్యులు సాయంత్రం అలంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు జరిపారు. పాతగుట్ట ఆలయంలో నిత్యకైంకర్యాలు వేదమంత్రాలు మంగళవాయిద్యాల నడుమ వైభవంగా జరిపారు. ఈ ఆలయాల్లో సాయంత్రం వెండిజోడు సేవలు, సహస్రనామార్చనలు శాస్త్రోక్తంగా జరిగాయి. అనుబంధంగా కొనసాగుతున్న శివాలయంలో రామలింగేశ్వరస్వామి వారికి మహామండపంలో స్పటికమూర్తులకు నిత్యారాధనలు, యాగశాలలో నిత్యరుద్ర హవన పూజలు శైవాగమ పద్ధతిలో కొనసాగాయి.






ఆలయంలో సుదర్శన హోమం నిర్వహిస్తున్న పూజారి, ప్రసాద కౌంటర్ వద్ద దారిలో భక్తుల రద్దీ

సందడిగా ఉభయ క్యూలైన్లు

యాదగిరిగుట్ట దివ్యక్షేత్రం స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులతో యాదగిరికొండపై సందడినెలకొంది. వేసవి సెలవులు ముగిసే చివరి వారాంతపు సెలవులతో పాటు రెండో శనివారం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు పిల్లాపాలతో రాష్ట్రం నలుమూలల నుంచి శనివారం తరలివచ్చారు. అధికసంఖ్యలో వాహనాలపై రావడంతో ఉభయ దర్శన క్యూలైన్లు కిక్కిరిసాయి. ప్రత్యేక దర్శనానికి గంట, ధర్మదర్శనానికి రెండు గంటల సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. ఆలయ తిరువీధులు, పరిసరాలు భక్తుల తాకిడితో సందడిగా మారాయి. ప్రసాద కౌంటర్లు, దుకాణా సముదాయాలు, ఆలయ ఉత్తర దిశలోని మాడవీధులో షెడ్డు కింద సేదతీరారు. కాగా, సుమారు 40వేల మంది భక్తులు క్షేత్ర దర్శనానికి రాగా ఉభయ క్యూలైన్లు భక్తులతో ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీ కొనసాగింది. భక్తులను కొండపైకి తరలించేందుకు ఆర్టీసీ అధికారులు రద్దీకి సరిపడా బస్సులు నడపకపోవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.56,14,368 ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్‌రావు తెలిపారు. కాగా, బ్యాటరీ వాహనాలతో పాటు వీల్‌చైర్లు ప్రొటోకాల్ కార్యాలయంలో ఏర్పాటుచేశారు. ఎలాంటి రుసుం లేకుండా వివరాలు నమోదు చేసుకొని దర్శనం ముగిసిన వెంటనే తిరిగి అదే కార్యాలయంలో అప్పగించాలని ఈవో తెలిపారు.

భార్య వేధింపులు తట్టులేక ఆత్మహత్య

హుజూర్‌నగర్, జూన్ 8 : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో భార్య, అత్తింటి వారి వేధింపులు తట్టుకోలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్‌ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణంలోని సీతారాంనగర్ కాలనీలో అద్దె ఇంట్లో ఉంటున్న చిట్టిప్రోలు రంజిత్(35) ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నాడు. భార్య డీలర్‌గా పనిచేస్తోంది. కాగా భార్యభర్తల మధ్య కొంతకాలంగా మనస్పర్థలు రాగా ఇరువురు ఘర్షణ పడుతున్నారు. గత కొంతకాలంగా భార్య, ఆమె కుటుంబసభ్యులు రంజిత్‌ను వేధింపులకు గురిచేస్తుండటంతో మనస్తాపానికి గురైన రంజిత్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో శనివారం ఉరేసుకున్నాడు. సాయంత్రం నాలుగు గంటలకు ఇంటికి వచ్చిన కుటుంబసభ్యులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. కాగా రంజిత్‌కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రంజిత్ తల్లి చిట్టిప్రోలు పద్మ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి విచారణచేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



రంజిత్ (ఫైల్)

భువనగిరిలో కుండపోత వర్షం

▸▸ చెరువులను తలపించిన రహదారులు, బస్టాండ్ ▸▸ ఇబ్బందులు పడిన వాహనదారులు, చిరువ్యాపారులు, ప్రజలు



వరద నీరుతో చెరువును తలపిస్తున్న భువనగిరి బస్టాండ్





బొమ్మాయిపల్లి అండర్ పాస్ బ్రిడ్జి కింద నిలిచిన వరద

భువనగిరి రూరల్, జూన్ 8: భువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం వర్షం బీభత్సం సృష్టించింది. ఆకాశం ఒక్కసారి కుండపోతగా కురవడంతో పట్టణంలోని పలు ప్రధాన రహదారులు బస్టాండ్, లోతట్టు ప్రాంతాలు జలమయమై చెరువుల తలపించాయి. ఎక్కడికక్కడ వర్షం నీరు మోకాళ్లోతు నిలిచి పోవడంతో పట్టణంలోని ప్రిన్స్ కార్నర్, అంబేద్కర్, జంఖాన్‌గూడ, నల్లగొండ చౌరస్తా, బొమ్మాయిపల్లి అండ ర్ పాస్ ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. హైదరాబాద్- సమ్మద్ చౌరస్తా మధ్యన చెట్టు విరిగి మోటార్ సైకిల్‌పై పడడంతో ప్రమాదం తప్పింది. దీంతో మోటార్ సైకిల్ ధ్వంసం అయింది. కోర్టు ప్రాంగణంలో కూడా వరదనీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మధ్యాహ్నం 2.45 గంటల నుంచి 3.45 గంటల వరకు గంటపాటు కురిసిన వర్షానికి భువనగిరి పట్టణ ప్రజలు, చిరు వ్యాపారులు ఇబ్బందులకు గురయ్యారు.

ఇటీవల రోడ్డు విస్తరణలో భాగంగా డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతోనే ఇలాంటి దుస్థితి ఏర్పడిందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు పట్టించుకోని పట్టణంలోని ప్రధాన రహదారులు, బస్టాండ్ తదితర లోతట్టు ప్రాంతాలలో వరదనీరు నిలవకుండా నివారణ చర్యలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా వర్షాలు మరింత ఎక్కువగా కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో భారీవర్షాలు కురిస్తే పట్టణ పరిస్థితి ఘోరంగా తయారవుతుందని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట వరదలో వాహనదారుల ఇక్కట్లు



హౌసింగ్ బోర్డు కాలనీలో డ్రైనేజీ నుంచి బయటకు వస్తున్న మురికి నీరు



హైదరాబాద్ చౌరస్తా వద్ద రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు

అవకతవకలపై విచారణ జరిపించాలి



చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ కమిషనర్ తస్లీమాబేగానికి వినతి పత్రం అందజేస్తున్న అఖిల పక్షం నాయకులు

చౌటుప్పల్ టౌన్, జూన్ 8: చౌటుప్పల్ పట్టణంలోని చేనేత సహకార సంఘంలో పాలకవర్గం చేస్తున్న అవకతవకలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అఖిల పక్షం నాయకులు కోరారు. హైదరాబాద్‌లో చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ కమిషనర్ తస్లీమా బేగంను శుక్రవారం అఖిల పక్ష నాయకులు గోశిక రవి, గుర్రం నర్సింహ్మా, గోశిక పురుషోత్తం, వనం దనుంజయ్య, గోశిక బిక్షపతి కలిసి వినతి పత్రం అందజేశారు. చేనేత సహకార సంఘానికి చెందిన లక్షల విలువైన ప్లాట్‌ను దొడ్డిదారిలో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని, తమకు అనుకూలమైన వ్యక్తులకు వాటాలు (ఆర్డర్ ఫారం) కల్పిస్తూ తీర్మానించారని వారు తెలిపారు. ప్రస్తుతం ఉన్న పారిశ్రామికులకు పనులు కల్పించకుండా ఇబ్బందులు పెడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో కొత్త వారిని సభ్యులుగా చేర్పించడం అన్యాయమని వారు వివరించారు. చేనేత సహకార సంఘం శిథిలావస్థకు చేరుతున్న పట్టించుకోవడం లేదని, సంఘాన్ని పారిశ్రామికులకు అందుబాటులో లేకుండా సుమారు రెండు కిలో మీటర్ల దూరంలోని వర్క్ షెడ్ వద్దకు మార్పిడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు తెలిపారు.

మృగశిర సందడి



భువనగిరిలో చేపలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

భువనగిరి రూరల్/ భూదాన్‌పోచంపల్లి, జూన్ 8: మృగశిర కార్తెను పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలో చేపల విక్రయాల వద్ద కొనుగోళ్ల సందడి నెలకొంది. ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడ్డ ప్రజలు మృగశిర కార్తె ప్రారంభమైన నేపథ్యంలో చేపల మాంసం తినడం వల్ల ఆరోగ్యపరంగా మంచిదని మాంసాహారం భుజించేందుకు ప్రాధాన్యం ఇస్తారు. అదే విధంగా శాఖాహారులు బెల్లం, ఇంగువను కలిపి మింగుతారు. పోచంపల్లిలో ఆదివారం ప్రజలు పెద్ద సంఖ్యలో చేపలను కొనుగోలు చేశారు. చేపల కోసం ప్రజలు మార్కెట్లో తెల్లవారుజాము నుంచే క్యూ కట్టారు. మూసీ ఆయకట్టు చెరువుల నుంచి తెచ్చిన చేపలు భూదాన్‌పోచంపల్లి పట్టణంలో విక్రయించడానికి తెచ్చారు.

CLASSIFIEDS

WANTED TEACHERS

★ To teach for all subjects Nursery to High School, English Fluency must. Cont : SLK Talent School, Bhagath Singh Nagar, Suryapet. Cell : 98488 32856

AJY_152590

ఉమా మహేశ్వర యాత్రలు

★ జూలై 1వ తారీకు బద్రీనాథ్, కేదార్నాథ్, నేపాల్, ఖాట్మండు, కాశీ, అయోధ్య, బ్రహ్మకపాలం, గౌరికుండ 15 రోజులు పూర్తిగా బస్సు ప్రయాణం, 2/2 లగ్జరీ బస్సు 17500/-, స్లీపర్ బస్ 20000/- సూర్యాపేట. సంప్ర: సెల్ : 98487 82131

AJY_152591

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

AYURVEDA

★ ధనవంతి ఆయుర్వేద పరిహారం మీ లైంగిక సమస్యలకి మా నూతన చికిత్స నుంచి మీ ఇంద్రియమును ఏడు నుండి ఎనిమిది ఇంచులు పొడవు అలాగే 3-4 ఇంచుల లావు చక్కగా దృఢంగా చేసుకోండి. లైంగిక సామర్థ్యాన్ని 30 నుంచి 40 నిమిషాల వరకు పెంచుకోండి. ఉచితమే కాల్ చేయండి. 7411665060

AJH-002398

4 Lines CLASSIFIED

NLG+SRPT+YGT (3Dist)

210/- Only

Extra Line 45/- Only

For Ads Contact :

NALGONDA DIST 9985413656 9985413365

SURYAPET DIST 9703618713, 9985401015

YADADRI BHONGIRI DIST 9177572576

రాజీ మార్గమే రాజమార్గం



రామన్నపేట: లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ప్రదీప్

రామన్నపేట, జూన్ 8: రాజీ మార్గమే రాజ మార్గమని, కేసులు రాజీ కుదుర్చుకుని పరిష్కరించుకోవడం ద్వారా ఇద్దరికి న్యాయం జరుగుతుందని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ప్రదీప్, చందన పిలుపునిచ్చారు. శనివారం మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన మెగా జాతీయ లోక్ అదాలత్‌లో వారు మాట్లాడారు. దారిద్ర్య రేఖ దిగువన ఉన్న పేద నేరస్తులకు మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఉచిత సేవ నిర్వహించడం జరుగుతుందన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు, కక్షిదారులు ప్రజలు పోలీసు యంత్రాంగం అంతా కూడా సహకరించి కేసులను సత్వరమే పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏజీపీ ఉయ్యాల హనుమంతు, జినుకల ప్రభాకర్, పీపీ ఖాజాఅలీ, న్యాయవాదులు పాల్వంచ జగతయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, దినేష్, సుక్క శ్రవణ్‌కుమార్, నోముల స్వామి, డి.సత్తయ్య, రమేష్, సీఏ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్ : లోక్ అదాలత్‌లో కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకుని ప్రశాంత జీవనం సాగించాలని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహంతి వైష్ణవి అన్నారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో శనివారం లోక్ అదాలత్ ను నిర్వహించి రాజీ మార్గంలో 3,034 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కోర్టు కేసులతో డబ్బు, విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని, రాజీ మార్గమే రాజ మార్గమని జడ్జి అన్నారు. కార్యక్రమంలో పీపీ ఖాజా, బార్ అసోసియేషన్ ప్రతినిధులు తాడూరి పరమేష్, బాల్యం వెంకటాచలపతి, జల్లా రమేష్, స్వాతి, ఎండి.ఖయ్యూమ్ పాషా, మహిపాల్ రెడ్డి, ఎం.సత్తిరెడ్డి, శ్రీకాంత్, కె.వెంకటయ్య, , బిక్షమయ్య, తడక మోహన్ పాల్గొన్నారు. పాల్గొన్నారు.



చౌటుప్పల్ కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జడ్జి మహంతి వైష్ణవి

తీన్మార్ మల్లన్న విజయంపై కాంగ్రెస్ సంబురాలు



మోత్కూరులో స్వీట్లు తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

మోత్కూరు, జూన్ 8: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధించడంతో శనివారం సాయంత్రం మోత్కూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నాయి. బాణ సంచాకాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మలిపెద్ది మల్లారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, అంతటి నర్సయ్య, తండ సత్తయ్య, గడ్డం నర్సింహ, కారుపోతుల వెంకన్న, కోమటి మత్స్యగిరి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్ గెలుపు పట్ల శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నేతాజీ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి ఆనందోత్సాహాలు నిర్వహించుకున్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, నాయకులు వేముల ఆనంద్, కుక్క స్వామి, గునిగంటి వెంకటేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్, సీత సుధాకర్, చింతకుంట్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో విజయోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు

రామోజీరావుకు ఘన నివాళి

ఆంధ్రజ్యోతి-న్యూస్‌నెట్‌వర్క్: ఈనాడు గ్రూప్స్ సంస్థల అధినేత ప్రభుత్వ, ప్రజల వారధి రామోజీరావు మరణం తీరని లోటని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం గుట్టలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం పత్రికను స్థాపించి ప్రభుత్వాలు చేపడుతన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చి ప్రజలకు సేవలు అందించిన గొప్పవ్యక్తి అని అన్నారు. సినీ రంగంలో ఎంతోమందిని కళాకారులుగా, సినియాక్టర్లుగా తీర్చిదిద్ది వారికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకవచ్చిన వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కానుగు బాలరాజ్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణిభరత్‌గౌడ్, ముక్కెర్ల మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

● అక్షర యోధుడు రామోజీరావు మృతి తెలుగు రాష్ట్రాల ప్రజలకు, పత్రికా రంగానికి తీరని లోటు అని పలువురు అన్నారు. శనివారం రామోజీ ఫిలిం సిటీలో రామోజీరావు మృత దేహంపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. భువనగిరి పట్టణంలోని బాబూజగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద రామోజీరావు చిత్రపటానికి పలువురు పూలమాలలతో నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

● పత్రికారంగాన్ని కొత్తపుంతలు తొక్కించిన మహనీయుడు ఈనాడు సంస్థల చైర్మన్ రామోజీరావు అని మోత్కూరు మునిసిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితలక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల సంతాపం వ్యకంచేస్తూ శనివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మోత్కూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎన్‌చారి, మోత్కూరు ప్రదీప్‌శర్మ, సీనియర్ రిపోర్టర్లు కె.నర్సిరెడ్డి, వి.జహంగీర్, డి.సోంబాబు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో రామోజీరావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రభుత్వ విప్ అయిలయ్య

ఆత్మకూరు (ఎం) : రామోజీరావు మరణం తెలుగుజాతికి తీరని లోటని మండల టియూడబ్ల్యుజే(ఐజేయు) విలేకర్లు , అఖిలపక్ష పార్టీల నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద రామోజీరావు చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు ఇంద్రారెడ్డి, కాశీనాథ్, పి.మల్లేశం, ఆర్.సత్యనారాయణ, ఎన్.నర్సిరెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్ : రామోజీ రావు మృతి మీడియా, చలన చిత్ర రంగాలకు తీరని లోటని టీడీపీ మునుగోడు ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం రామోజీరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పర్కాల వెంకటేశం, బి.మల్లారెడ్డి, పర్వతాలు, పాపిరెడ్డి పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్



మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాజారాం యాదవ్

భువనగిరి రూరల్, జూన్ 8: పంచాయతీ రిజర్వేషన్లు బీసీలకు 42శాతం పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరిలో జరిగిన వివిధ బీసీ కుల సంఘాల సమావేశం నిర్వహించి మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కులగణన నిర్వహించాలన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళితే బీసీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చేబుతారని హెచ్చరించారు. ప్రస్తుతం బీసీలను మరోసారి మోసం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తున్నారని అదే జరిగితే కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా చేస్తామన్నారు. ఈ నెల 15న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు దగ్గర బీసీ జనసభ తలపెట్టిన మహాధర్నాకు వివిధ బీసీ కులసంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయన్నారు. సమావేశంలో శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్, గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు అతికం లక్ష్మీనారాయణగౌడ్, అడ్వకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్, తెలంగాణ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, నాయకులు రాసాల మల్లేష్ యాదవ్, గుండబోయిన సురేష్ యాదవ్, పల్లె గొర్ల రాందేవ్, తోటకూరి సురేష్, వెంకటేష్ ఉన్నారు.

రఘునాథపూర్ విద్యార్థికి సీఎంతో ముఖాముఖి అవకాశం

రాజాపేట, జూన్ 8: మండలంలోని రఘునాథపూర్ ప్రభుత్వ పాఠశాలలో 10 జీపీఏ సాధించిన కొంగరి రాఖేష్‌కు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డితో ముఖాముఖి అవకాశం లభించింది. వందేమాతరం ప్రతిభ పురస్కారానికి ఆయన ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని రాఖేష్‌కు విద్యా శాఖ నుంచి శనివారం ఉత్తర్వులు అందాయి. సీఎం ముఖాముఖికి అవకాశం కలిగినందుకు, వందే మాతరం పురస్కారానికి ఎంపికైనందుకు గాను గ్రామస్థులు ఆయనను అభినందించారు.

పైలాన్‌పార్కులో సౌకర్యాల కల్పనకు కృషి



పైలాన్ పార్క్‌లో వాటర్ ఫౌంటెయిన్‌ను పరిశీలిస్తున్న మునిసిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్ టౌన్, జూన్ 8: పట్టణంలోని మిషన్ భగీరథ పైలాన్ పార్క్‌లో సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించినట్లు మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. పైలాన్ పార్క్‌లో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెయిన్‌ను శనివారం చైర్మన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజు మాట్లాడుతూ, సందర్శకుల కోసం మరిన్ని సౌకర్యాలను కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణం కోసం అందమైన పార్క్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, నాయకులు చింతల సాయిలు, తూర్పాటి శంకర్, సుక్క సుదర్శన్, కాసోజు లింగాచారి, వెంకటేశం పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల్లో ఐకమత్యం

వలిగొండ, జూన్ 8: వేసవి క్రీడలతో విద్యార్థులకు ఐకమత్యం పెంపొందుతుందని వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకోజు భాస్కర్ తెలిపారు. శనివారం వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో క్రమశిక్షణ ఏర్పడుతుందన్నారు. వేసవి క్రీడల తో పిల్లలను సెల్‌ఫోన్‌కు దూరంగా చేయవచ్చునని తెలిపారు. విద్యార్థుల్లో శారీరక ఎదుగుదలకు మానసిక ఉల్లాసానికి దోహదపడతుందని ఆయన తెలిపారు. అంతకు ముందు విద్యార్థులకు మునగాల తుర్కపల్లి గ్రామానికి చెందిన తుమ్మల యుగేందర్‌రెడ్డి సహకారంతో పండ్లను, గుడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఏ అధ్యక్షులు కొండూరు బాలరాజు కార్యదర్శి చండీ ప్రసాద్, మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, బిక్షపతి, భాస్కర్ పాల్గొన్నారు.

వైభవంగా బోనాల ఉత్సవాలు



జలాల్‌పురం గ్రామంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి, జూన్ 8: మండల పరిధిలోని జలాల్‌పురం గ్రామానికి చెందిన గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం సురమాంబ కంఠమహేశ్వరస్వామి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మ బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో గౌడ సంఘం అధ్యక్షుడు పాలకూర కుమార్, గుడి చైర్మన్ భైరు వెంకటేష్ గౌడ్, నాయకులు భైరు రాజయ్య గౌడ్, కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్, నర్సింహగౌడ్, భైరు శ్రీనివాస్‌గౌడ్, గడ్డం ప్రభాకర్‌గౌడ్, పాలకూర నవీన్‌గౌడ్, ఉపేందర్‌గౌడ్, భైరు భరత్ గౌడ్, కొయ్యడ రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

మోత్కూరు, జూన్ 8: మండలంలోని ముశిపట్ల శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి గుట్టపైన నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత గణపతి పూజ, అనంతరం సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామికి పంచామృతాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన హోమం, ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా పూజా కార్యక్రమాల్లో పూజారులు మోత్కూరు ప్రదీప్‌శర్మ, సందీప్‌శర్మ, మాజీ సర్పంచ్‌లు పైళ్ల విజయనర్సిరెడ్డి, తండ సత్తయ్య, ఆనందం, సుదర్శన్‌రెడ్డి, చెన్నారెడ్డి, దశరథ, శేఖర్, నర్సింహ, భూమయ్య, యాదగిరి, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి: బీఆర్ఎస్

మోత్కూరు, జూన్ 8: తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వెంటనే స్పందించి నియోజక వర్గంలోని శాలిగౌరారం మండలం వంగమర్తి, జాజిరెడ్డిగూడెం మండలాల మూసీ నది నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ దందాను అరికట్టాలని మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే ఇసుక దందాతో కోట్లు సంపాదించారని ఆరోపించిన ఎమ్మెల్యే సామేల్ ఇప్పుడు తను కూడా కోట్లు సంపాదించడానికే ఇసుక దందా ప్రారంభించారా అని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే సామేల్ వెంటనే స్పందించి ఇసుక అక్రమ రవాణాను ఆపకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులను, ప్రజలను సమీకరించి ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ మోత్కూరు పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీనివాస్, నాయకులు కొండా సోంమల్లు, గజ్జి మల్లేషం, పి.విష్ణుమూర్తి, మర్రి అనిల్‌కుమార్ వారి వెంట ఉన్నారు.

గీతకార్మికుడికి గాయాలు

రామన్నపేట, జూన్ 8: ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన సుర్వి మురళి (49) రోజువారి పనిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో శనివారం గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు.